జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 6-11-2025 పేజీలు : 9

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

ప్రజాజ్యోతి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

## కోతులు బాబోయ్..

# కోతులు..

## జనాల పైకి దాడి... పంటల ధ్వంసం

**బెంబేలెత్తుతున్న ప్రజలుఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ**

**నివారణకు చర్యలు శూన్యం**



**కోనరావుపేట: నవంబర్.4(ప్రజా జ్యోతి):** మండలంలోని పలు గ్రామాలలో కోతుల బెడద తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వానరాలు గుంపులుగా సంచరిస్తూ చిన్నారులు మొదలు పెద్దలపై దాడులు చేస్తుండటంతో వారు బెంబేలెత్తిపోతున్నారు. కోతుల దాడులను అరికట్టడం ఖర్చుతో కూడిన అంశం కావడంతో గ్రామ పంచాయతీ పాలకవర్గా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో కొండముచ్చులను తిప్పడం ద్వారా తాత్కాలిక నివారణ చర్యలు చేపడుతున్నా, ఆశించిన ఫలితం కానరావడం లేదు. కోతుల ఆహారానికి అవసరమైన మంకీ ఫుడ్ కోర్టులు లేకపోవడంతో వాటి బెడద ఎక్కువైంది. అటవీ ప్రాంతంలో పండ్ల చెట్లు లేకపోవడంతో గ్రామాలు, పట్టణాల్లోకి గుంపులుగా కోతులు వస్తున్నాయి. ఇళ్లు, దుకాణాల్లోకి చొరబడి బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంటి పైకప్పు పెంకులను పెకిలించడంతోపాటు పంటల ను నాశనం చేస్తూ రహదారులపై స్వైరవిహారం చేస్తున్నాయి.పట్టణాలతోపాటు పల్లెల్లోనూ కోతుల బెడద నా నాటికీ పెరుగుతోంది. అడవులను విడిచి పల్లెల్లోకి అవి ప్రవేశిస్తున్నాయి. పల్లెలను వాటి జీవన ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి.

మిగతా 3లో...

# మౌనంగా ఉండొద్దు

- ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం
- మహిళ రక్షణ కై షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధం
- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లిజిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 5 : మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో, స్కూల్స్ , కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయాల్ 100, టి-సేఫ్ యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యూఆర్ కోడ్, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు.

మిగతా 4లో...

# టెన్త్ విద్యార్థులకు బండి సంజయ్ నజరాన

- ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ముందుకొచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- 12 వేల మంది విద్యార్థులకు ఫీజు మొత్తం చెల్లించేందుకు అంగీకారం
- ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాసిన బండి సంజయ్



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ శుభవార్త. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు.

మిగతా 5లో...

# కోతులు బాబోయ్..కోతులు..

## జనాల పైకి దాడి... పంటల ధ్వంసం

**బెంబేలెత్తుతున్న ప్రజలుఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ**

**నివారణకు చర్యలు శూన్యం**



**కోనరావుపేట: నవంబర్.4(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలంలోని పలు గ్రామాలలో కోతుల బెడద తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .వానరాలు గుంపులుగా సంచరిస్తూ చిన్నారులు మొదలు పెద్దలపై దాడులు చేస్తుండటంతో వారు బెంబేలెత్తిపోతున్నారు. కోతుల దాడులను అరికట్టడం ఖర్చుతో కూడిన అంశం కావడంతో గ్రామ పంచాయతీ పాలకవర్గా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో కొండముచ్చులను తిప్పడం ద్వారా తాత్కాలిక నివారణ చర్యలు చేపడుతున్నా, ఆశించిన ఫలితం కానరావడం లేదు. కోతుల ఆహారానికి అవసరమైన మంకీ ఫుడ్ కోర్టులు లేకపోవడంతో వాటి బెడద ఎక్కువైంది. అటవీ ప్రాంతంలో పండ్ల చెట్లు లేకపోవడంతో గ్రామాలు, పట్టణాల్లోకి గుంపులుగా కోతులు వస్తున్నాయి. ఇళ్లు, దుకాణాల్లోకి చొరబడి బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంటి పైకప్పు పెంకులను పెకిలించడంతోపాటు పంటల ను నాశనం చేస్తూ రహదారులపై స్వైరవిహారం చేస్తున్నాయి.పట్టణాలతోపాటు పల్లెల్లోనూ కోతుల బెడద నా నాటికీ పెరుగుతోంది. అడవులను విడిచి పల్లెల్లోకి అవి ప్రవేశిస్తున్నాయి. పల్లెలను వాటి జీవన ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. జనాల చేతుల్లో ఏదైనా కనిపిస్తే వాటిని లాక్కునే సమయంలో కోతులు తీవ్రంగా గాయప రుస్తున్నాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గత రెండు మాసాల క్రితం కొనరావుపేట మండలంలోని పల్లిమక్క గ్రామం లోఒకచిన్నారిపైదాడిచేసి గాయపరిచింది.పంటపొలాలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి. నారు వేసిన కొన్ని రోజులకే నారు పీకేస్తు న్నాయి. రైతులు పంటల వద్ద కాపుగాసి కాపాడు కుంటున్నారు. పండ్ల తోటలనూ నాశనం చేస్తున్నా యి. కోత లపై ప్రజల్లో కొంత ఆధ్యాత్మిక భావన ఉండటంతో వాటిని ఏమీ చేయలేకపోతున్నారు.కోతులకు సరైన ఆహారం దొరక్క పోవ డంతో ఇలా వ్యవహరిస్తున్నాయని అంతా అభిప్రాయపడుతున్నారు.

**కోతుల ఆకలి తీరేదెలా:**

పల్లెలు, పట్టణాల్లోని కోతులు అడవుల బాట పట్టేలా మంకీ ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అటవీశాఖ ఆశించిన స్థాయిలో కాకుండా నామమాత్రంగా చర్యలు చేపట్టి గాలికి వదిలేసిందనే ఆరోపణలు వినవస్తున్నాయి.ఉపాధి హామీ పథకం, గ్రామపంచాయతీ, నిధుల ద్వారా ఏర్పాటైనా లక్ష్యం నెరవేరలేదు. కొన్నిచోట్ల పోషణ సరిగా లేక చెట్లు ఎదగలేదు. కాత సరిగా కాయలేదు. దీంతో వ్యవసాయ క్షేత్రాల్లో పండ్లు, కూరగాయల తోటలపై కోతులు దాడులు చేస్తూ తీవ్రంగా నష్టం కలిగిస్తున్నాయి. సీఎం కేసీఆర్ దిశానిర్దేశంతో అప్పట్లో కొండలు, లోయ ల్లో సీడ్ బాల్స్ వేసినా ఆశించిన ఫలితాలు దక్కలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. మంకీఫుడ్ కోర్టులను హరితహారం కార్యక్రమంలో చేర్చితే ప్రభుత్వం ఆశయం నెరవేరుతుందని పలువురు పేర్కొంటున్నారు. ప్రధాన రహదారిపై నిత్యం వందలాదిగా కోతులు దర్శనమిస్తున్నాయి. దారివెంట వెళ్తున్న వాహనాలకు అడ్డుగా నిలిచి ఆకలితో అలమటిస్తూ నిరీక్షిస్తున్నాయి. దీంతో వానర ప్రేమికులు వారికి తోచిన విధంగా పండ్లు, బ్రెడ్, ఇతర ఆహార పదార్థాలు తెచ్చి పెడుతున్నారు. కోతుల సంరక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**దాడులతో జనం బెంబేలు:**

మండలంలోని చాలా గ్రామాల్లో కోతుల నిత్యం సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకుపోతున్నాయి. వంద సంఖ్యలో గుంపులుగా వస్తూ జనాలను భయాందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ శాఖ, అటవీశాఖ అధికారులు కోతుల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా5ఉంది.కానీ వాటి నివారణకు అధికారులు,పాలకులు పట్టించుకోవడం లేదు. కోతి జీవితకాలం 15 ఏళ్లు. ఒక్కో కోతి సగటున ఆరు పిల్లలకు జన్మనిస్తోంది. గడిచిన ఏడాదికాలంలో వీటి సంఖ్య విపరీతంగా పెరిగినట్టు అంచనా. ఇళ్లల్లోని ఆహార పదార్థాలు, వంట సరుకులను కాపాడుకునే ప్రయత్నంలో ప్రజలపై అవి మూకుమ్మడిగా దాడికి పాల్పడుతున్నాయి. కొద్దిపాటి సాగుచేసిన కూరగాయల తోటల చుట్టూ నైలాన్ వలలు ఏర్పాటు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బారి నుంచి ఆరుతడి పంటల రక్షణకు సోలార్ ఫెన్సింగ్, మంకీగన్స్ తదితర పరికరాలను రాయితీపై ప్రభుత్వం అందించాలని రైతులు కోరుతున్నారు. అడవులు అంతరిస్తుండటంతో జనావాసాల్లోకి ప్రవేశించిన కోతులు గ్రామాలు, పట్టణాలతో పాటు పంట పొలాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తూ విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. ఇళ్ల పైకప్పుల కు వేసిన పెంకులు, రేకులు ధ్వంసం చేయడం, పెరట్లోని కూరగాయలు, పండ్లను దక్కకుండా చేస్తున్నాయి. ఏళ్ల తరబడి పెంచుకున్న మామిడి, వేప, చింత తదితర మహావృక్షాలను కోతులు ఆవాసాలుగా చేసుకుంటుండటం తో వాటిని ప్రజలు నరికివేస్తున్నారు. వ్యవసాయ పొలాల వద్ద వరి, కంది, పెసర,మొక్కజొన్న, పండ్ల తోటలతోపాటు వివిధ రకాల కూరగాయల పంటలను నాశనం చేస్తూ రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఇళ్లలో ఉండే చిన్న పిల్లలు, మహిళల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కొంతమంది మిద్దెలపై ఉన్న సమయంలో ఒక్కసారిగా కోతులు రావడంతో భయంతో పరుగెత్తబోయి కిందపడి కాళ్లు, చేతులు విరగొట్టుకోవడం, గాయాలపాలవడం లాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఓవైపు ప్రకృతి వైపరీత్యాలకు కుదేలవుతున్న రైతులకు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు కోతులబెడద మరో పెద్ద సమస్యగా మారిందని చెట్లు పెంచుతున్నా.. ప్రభుత్వం ఆరేళ్లుగా రాష్ట్రంలో హరితహారం కింద మొక్కలు నాటు తోంది. కానీ,కోతులు మాత్రం గ్రామాలను వదిలి అడవులకు వెళ్లడం లేదు. హరితహారం పథకంలో భాగంగా అడవుల్లో పండ్ల మొక్కలు నాటుతున్నారా? లేదా? అనే విషయం ఎవ్వరికీ తెలియదు. ఒకవేళ నాటినా వాటి సంరక్షణకు చర్యలు ఏ మేరకు తీసుకుంటున్నారో తెలియదు. అడవుల్లో పండ్ల మొక్కలు తప్పనిసరి పెంచాలి. కోతులకు కావాల్సిన ఆహారానికి సంబంధించిన పండ్ల మొక్కలు నాటాలి. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన స్పందించి కోతులను పట్టి అడవుల్లో విడిచిపెట్టాలని కోరుతున్నారు.

**తీవ్రంగా నష్టపోతున్నాం...**

**జిన్న అంజయ్య రైతు పల్లిమక్క**



కోతులు గుంపులుగా వచ్చి పత్తి వరి పంటలపై దాడి చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నాం. కోతుల భయానికి పంటలను సాగు చేసేందుకు జంకుతున్నాం. కోతులు పత్తి పంటపై దాడి చేసి కాయలు అన్నిటిని తెంపి పడేయడంతో చాలామంది రైతులు తీవ్రంగా నష్టపోయాం. కోతుల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

## జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో సుడా చైర్మన్



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 5( ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 97 వ డివిజన్ లోని ఎల్లారెడ్డి గూడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.సుడా చైర్మన్ తో కలిసి ప్రచారంలో సిటీ కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్,కీర్తి కుమార్,ఉప్పరి అజయ్,బాలకృష్ణ తదితరులు పాల్గొంటున్నారు.

## తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు చెల్లించాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కామ్రేడ్ బోయిని తిరుపతి సిపిఐ మండల కార్యదర్శి**



**తిమ్మాపూర్ నవంబర్ 5( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో తుఫాను వల్ల నేలకొరిగిన వరి పంటలను రైతులతో కలిసి సందర్శించిన బోయిని తిరుపతి అనంతరం తిరుపతి మాట్లాడుతూ పర్లపల్లి గ్రామంలో న్యాలం శ్రీనివాస్ అనే రైతు మూడెకరాల వరి వరద తాకిడికి నేలకొరిగి ఇప్పటికీ నీళ్లలోనే ఉండిపోయింది నీట మునిగిన వరిని పరిశీలించి చూడగా ఒక్క వరి గింజ కూడా అక్కరకు రాకుండా పోయింది సుమారు రెండు లక్షల పంట నష్టం శ్రీనివాస్ కు జరిగింది.తను ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీళ్ల పాలు కావడంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు ఇదేవిధంగా పర్లపల్లి గ్రామంలో పొలంపెల్లి మల్లాపూర్ మొగిలిపాలెం మండల వ్యాప్తంగా వరద తాకిడికి చాలా వరి పొలాలు నేలకొరిగి రైతులు దుఃఖ సాగరంలో మునిగిపోతున్నారు. వీటన్నిటి పైన వ్యవసాయ అధికారులు పొలం గట్ల పొన్న తిరిగి సర్వే చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు.కష్టర్ల కాడ కూర్చునివాళ్లకుఅందినసమాచారంమేరకే వివరాలు సేకరిస్తున్నారు.గ్రామ గ్రామాన తిరిగి నష్టపోయిన పంటను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని తిరుపతి మాట్లాడడం జరిగింది అలాగే నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం ఎకరాకు 50 వేలు తక్షణమే చెల్లించి రైతాంగాన్ని కాపాడాలని లేనియెడల రైతులకు న్యాయం జరగని ఎడల సిపిఐ పక్షాన పోరాటాలకు సిద్ధమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు న్యాలం శ్రీనివాస్ పడాల రాజయ్య కుమార్ ఐలయ్యలు పాల్గొనడం జరిగింది.

## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్




**కరీంనగర్ టౌన్, నవంబర్5( ప్రజాజ్యోతి):** ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికోదూరులో ఎస్ జి ఎఫ్ నిర్వహించిన అండర్ -17 బాలుర ఆర్చరీ పోటీలలో పాఠశాలకు చెందిన కూన మాణికేశ్వర్ అత్యుత్తమ ప్రతిభతో చక్కటి ప్రదర్శనతో ప్రతిష్ఠాత్మక జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.ఆర్చరీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, ఈ క్రీడలో పాల్గొనడానికి చాలామంది ఉత్సాహం చూపుతారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా క్రీడా రంగానికి ఖ్యాతి తేవాలని ఆకాంక్షిస్తూ పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖని నుంచి రామేశ్వరం కు ఆర్టీసీ బస్సు సర్వీస్

**గోదావరిఖని ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ నాగభూషణం**

**గోదావరిఖని , నవంబర్ 5(ప్రజా జ్యోతి) :** గోదావరిఖని నుండి అరుణాచలం,రామేశ్వరంకు ప్రత్యేక బస్సుల సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు గోదావరిఖని ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకోసం ప్రత్యేకంగా రెండు సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటుచేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 11న మధ్యాహ్నం 1గంటకు గోదావరిఖని నుండి బయలుదేరే ఈ బస్సులు కాణిపాకం,అరుణాచలం, శ్రీరంగం,పళ,పాతాలశంభు,మధురై,రామేశ్వరం,విష్ణుకంచి,శివకంచి,జోగులాంబ తదితర 10 యాత్రల దర్శనం అనంతరం తిరిగి 18న గోదావరిఖనికి చేరుకుంటుందని పేర్కొన్నారు.ఈ సర్వీసులకు 56789,89898 నంబర్లతో రిజర్వేషన్ లో ఉంచబడినవని,పెద్దలకు రూ.8వేలు,పిల్లలకు రూ.6వేలుగా నిర్ణయించామని,మరిన్ని వివరాలకు7382847596,7013504982నంబర్లలోసంప్రదించాలనికోరారు.

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వెబ్సైట్ లో బుక్ చేసుకోవాలని సూచించారు.

# మౌనంగా ఉండొద్దు

**- ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం**


**- మహిళ రక్షణ కై షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధం - రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లిజిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 5 :** మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో, స్కూల్స్ , కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయాల్ 100, టి- సేఫ్ యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యూఆర్ కోడ్, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహే ళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్యక రంగా ప్రవర్తించిన, మాట్లాడిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కులి కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.**అక్టోబర్ - 2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ కార్యకలాపాల వివరాలు:**షీ టీమ్ కు అందిన మొత్తం ఫిర్యాదులు - 69, వీటిలో 12 ఫిర్యాదులు నేరుగా షీ టీమ్స్ రామగుండం కార్యాలయాలకు (పెద్దపల్లి జిల్లా మంచిర్యాల జిల్లా) అందాయి. 57 కేసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడిన (ఫిర్యాదులు - 12, రెడ్ హ్యాండెడ్ - 57) ఈ 12 ఫిర్యాదులలో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినవి- 04, చిన్న కేసులు (పెట్టి కేసెస్)- 03కౌన్సిలింగ్ ఇచ్చినవి - 01, కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించి విడిచిపెట్టినవి- 02, సంబంధిత పోలీస్ స్టేషన్కి పంపినవి - 01, విచారణలో ఉన్నవి- 01, షీ టీమ్స్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ లలో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మొత్తం 60 మంది నిందితులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని, వారిపై పెట్టి కేసులు నమోదు చేసి, కౌన్సిలింగ్ ఇవ్వడం, తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించడం జరిగింది. ఈ 57 రెడ్ హ్యాండెడ్ కేసుల్లో: పెట్టి కేసులు- 06, కౌన్సిలింగ్- 08, హెచ్చరించి పంపించిన వారు - 43అక్టోబర్ - నెలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలుపెద్దపల్లి జోన్ - 28, మంచిర్యాల జోన్ -25 మొత్తం - 53అక్టోబర్ - నెలలో సంద ర్శించిన హాట్ స్పాట్ ప్రాంతాలు పెద్దపల్లి జోన్ -117, మంచిర్యాల జోన్ - 126, మొత్తం -243 అని వెల్లడించారు.

# ఘనంగా ఇజ్జగిరి తిరుపతి త్రిషల వివాహ వేడుకలు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు**



**చిగురుమామిడి నవంబర్ 05(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీలక్ష్మి పెట్రోల్ పంపు డీలర్ నాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి తిరుపతి త్రిషల వివాహం బుధవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది.వీరి వివాహ మహోత్సవానికి సిద్దిపేట గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కు శ్రీనివాస్, యువ న్యాయవాది ఇజ్జగిరి అజయ్ తోపాటు పలువురు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి సంపత్ సరిత,దరిపెల్లి రమాదేవి శ్రీనివాస్,దరిపెల్లి సంధ్య చందు, తదితరులు కుటుంబ సభ్యులతో సహా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సిక్కు గురువులు ధర్మ రక్షణ,స్థాపన కోసం పనిచేశారు

**గురు గోవింద్ సింగ్ చేసిన సేవలు మరువలేనివి**

**ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి**



**కరీంనగర్ టౌన్, నవంబర్ 5( ప్రజాజ్యోతి):** సిక్కుల మొదటి గురువు గురునానక్ దేవ్ నుంచి పదవ గురువు గురు గోవింద్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ సమాజ హితం, ధర్మ స్థాపన రక్షణ కోసం పనిచేశారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి తెలిపారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు పట్టణంలోని గురుద్వారాను సందర్శించి , ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ సిక్కు గురువుల బోధనలన్నీ దేశ హితం కోసం కొనసాగాయన్నారు. సిక్కుల తొమ్మిదవ గురువు గురు తేగ్ బహుదూర్ మత స్వేచ్ఛ కోసం అమరులయ్యారని తెలిపారు. ముఖ్యంగా పదవ గురువు గురు గోవింద్ సింగ్ బోధనలు ధైర్యం , సమానత్వం , నిస్వార్ధ సేవల కోసం కొనసాగాయని ఆయన కొనియాడారు. గురు ప్రతి గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి , వారసత్వానికి, ధర్మ రక్షణ కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. గురు గోవింద సింగ్ ను సిక్కు మత నాయకుడిగా మాత్రమే కాకుండా భారతదేశ గొప్ప యోధుడిగా కీర్తించబడ్డారన్నారు. ముఖ్యంగా గురు గోవింద్ ను భారతీయ ఆధ్యాత్మిక నాయకుడిగా , భారతీయ సంస్కృతిలో ఒక భాగంగా ఆయనను చూస్తారని తెలిపారు. గురు గోవింద సింగ్ జీవితం అనేక విషయాలలో ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. గురుద్వారా సందర్శించిన వారిలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు రాజశేఖర్ జి , సుధాకర్ జి , బాల రాజ్ జి, భానుజీ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు నల్లేరుపై నడకే

**జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి ధీమా**

**తిమ్మాపూర్నవంబర్5(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన తిమ్మాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరుపై నడకేనని పేర్కొన్నారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని విమర్శించారు.దోచుకో,దాచుకో చందంగా పాలన సాగించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. పదేళ్లలో పొందని సంక్షేమ ఫలాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. ముఖ్యంగా ముస్లింలకు తీరని అన్యాయం జరిగిందన్నారు.బీఆర్ఎస్ సాగించే ప్రచారాలను నమ్మి మరోసారి మోసపోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈనెల 11న జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్,పార్టీ నాయకులు సిరిగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, గోగూరి నర్సింహా రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, బుధారపు శ్రీనివాస్, సిరిగినేని కొండాల్ రావు, గంకిడి లక్ష్మారెడ్డి, బి.కొండయ్య గౌడ్, చింతల లక్ష్మా రెడ్డి, పోలు రాము, పోతుగంటి శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్ విద్యార్థులకు బండి సంజయ్ నజరాన

- ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ముందుకొచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- 12 వేల మంది విద్యార్థులకు ఫీజు మొత్తం చెల్లించేందుకు అంగీకారం
- ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాసిన బండి సంజయ్



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ శుభవార్త. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో 1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలి పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. వాస్తవానికి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవిద్యార్థులతోపాటు సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులుసహా దాదాపు 20 వేల మందికి "మోదీ గిఫ్ట్" పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అతి త్వరలోనే సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు. అట్లాగే వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 'మోదీ కిట్స్' పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయబోతున్నారు.

## వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30,000/- రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలి

**మెచినేని నవీన్ రావు**



గంగాధర నవంబర్ 05(ప్రజాజ్యోతి): ఇటీవల కురిసిన అకాల వర్షల కారణంగా పంట నష్టపోయిన రైతులకు...ప్రభుత్వం ఎకరానికి 30,000/- రూపాయల చొప్పున నష్టపరిహారం అందజేయాలని బుధవారం బిఆర్ఎస్ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు డిమాండ్ చేశారు. తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలినీ కోరారు. వరి ధాన్యం కొనుగోలు పై చొప్పదండి ఎమ్మెల్యే ఎప్పటికి అప్పుడు రివ్యూ లు పెట్టి ప్రభుత్వం ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించి రైతు లను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు.

# లక్ష భక్తి జ్యోతులతో కాంతులీనిన వేములవాడ భీమేశ్వరాలయం వైభవంగా కార్తీక దీపోత్సవం

**లక్ష దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా : ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరు**





వేములవాడ,నవంబర్ 05 (ప్రజా జ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడలో బుధవారం కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తి భావంతో భక్తులుఆలయప్రాంగణాన్నిదీపాలతో కాంతులీనజేసారు. భీమేశ్వర ఆలయం పరిసరాల్లో, భీమేశ్వర సదన్‌లో జరిగిన సామూహిక లక్ష దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరై దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపప్రజ్వలనకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో సానుకూలత, సత్సంకల్పాలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి,వేములవాడ ఆర్డీఓ రాధాబాయి,ఆలయ అర్చకులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగి, కార్తీక దీపోత్సవం విశేష ఆకర్షణగా నిలిచింది.

## మూడు గుళ్ళు ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా కార్తీక దీపోత్సవం




రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 5 (ప్రజా జ్యోతి ) :రాచర్ల గొల్లపల్లి లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం కార్తీక దీపోత్సవం మరియు తులసి కళ్యాణము ఘనంగా నిర్వహించారు అనేకమంది మహిళలు వచ్చి కార్తిక దీపాలు వెలిగించారు భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు అధిక సంఖ్యలో భక్తుల వచ్చారు.

## వృద్ధుడి ఆత్మహత్య

కొనరావుపేట: నవంబర్.05(ప్రజా జ్యోతి): కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన పెద్దనపెల్లి రాజయ్య (85) ఈ రోజు ఉదయం 10 గంటలకు తన ఇంట్లోని బాత్రూమ్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు రాజయ్య కొడుకు పెద్దనపెల్లి కనకయ్య పోలీస్ స్టేషన్ లో తన తండ్రి అనారోగ్య సమస్యలు భరించలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు చేయడంతో ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి, సంగటన స్థలానికి చేరుకొని శవపంచనామా నిర్వహించి, శవపరీక్ష కోసం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి,కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి తెలిపారు.



## ఎమ్మెల్యేగా. నవీన్ యాదవ్ ను. గెలిపించాలని. మాజీ. ఎం.పీ.పీ. ప్రచారం



కల్వశ్రీరాంపూర్. నవంబర్ 5 (ప్రజా జ్యోతి): ఎమ్మెల్యేగా. నవీన్ యాదవును. జరిపించాలని. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. బుధవారం రోజున. ఇంటింటా. ప్రచారం. చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి. నవీన్ యాదవ్. యొక్క. హస్తం గుర్తుకు ఓటు వేసి. భారీ మెజార్టీతో. గెలిపించాలని. ఓటర్లను కోరారు. ఈయన వెంట. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన వీణ సదయ్య. మాజీ సర్పంచ్. ఎండి కలిముద్దీన్. తదితరులు ఉన్నారు.

## వేములవాడ రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు లక్ష రూపాయల విరాళం



వేములవాడ,నవంబర్ 5 (ప్రజా జ్యోతి):హైదరాబాద్ వాస్తవ్యులు, తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ – మాలతి దంపతులు కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళాన్ని ఆలయ పర్యవేక్షకుడు సంజీవ్‌కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ పాటల పోటీల్లో ఓకే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు ద్వితీయతృతీయ

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్. మండలంలోని. ఉషన్న పల్లె. గ్రామ. ప్రాథమిక పాఠశాల. ప్రధానోపాధ్యాయులు. ఈర్ల సమ్మయ్య. అమృత. సురేష్ అనే ఉపాధ్యాయుడికి. జమ్మికుంట. పట్టణానికి చెందిన. ఫ్యాక్స్ స్వచ్ఛంద సంస్థ. ఉపాధ్యాయులకు ఇటీవల. నిర్వహించిన. ఆన్లైన్



.పాటల పోటీల్లో. ప్రతిభ .కనబరిచి. బహుమతులు. పొందారు. వీరిని. ఉపాధ్యాయ బృందం విద్యార్థిని.విద్యార్థులు. గ్రామస్తులు. తదితరులు అభినందించారు.

# ప్రధాన రహదారిపై గుంతలతో జంకుతున్న వాహనదారులు

**ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరాంటూ ప్రశ్నిస్తున్న ప్రయాణికులు**

**ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలంటున్న వాహనదారులు**

**చిగురుమామిడి నవంబర్ 05(ప్రజా జ్యోతి):** ప్రధాన రహదారులపై ఉన్న గుంతలను పూర్చడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక వాహనదారులు ప్రయాణికులు జంకుతున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామ పరిధిలో కంకర తెలి లోతుగా ఉన్న గుంతలు ప్రయాణికుల ప్రాణాల మీదకి తెచ్చేలా ఉందని,ఇప్పటికే చాలామంది వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం ఇదే రహదారిపై అధికారులు రాకపోకలు సాగిస్తున్న తమకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు సాఫ్ గా ఉండి అక్కడక్కడ భారీ గుంతలు పడడంతో చీకట్లో అకస్మాత్తుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాణాపాయం జరగకముందే ఈ గుంతలను పూడ్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.నాణ్యత పనుల లోపంతో నిత్యం అదే స్థలాల్లో గుంతలు పడడంతో వాహనదారులు ప్రయాణికులు అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఇంటికి చేరుకుంటున్నారు.రాష్ట్రంలో పలుచోట్ల ఇలాంటి గుంతలతో భారీ ప్రమాదాలు జరుగుతున్న



ఇక్కడ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు.ముల్కనూర్ నుండి కొండాపూర్ వరకు ఉన్న మూలమలుపుల వద్ద,ప్రమాదకరంగా ఉన్న చోట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు పదేపదే కోరుతున్న ఎందుకు స్పందించడం లేదంటున్నారు.ఈ గుంతల కారణంగా ద్విచక్ర వాహనాల టైర్లు పెలడంతో పాటు నడుము నొప్పులతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

# ఆపదలో అండగా “అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ”

**సకాలంలో భోజనం పంపిన అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ**

**వేములవాడ, నవంబర్ 05 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణం 4వ వార్డు నివాసి సర్గ మహిపాల్ బుధవారం మరణించగా, అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం పంపించి మానవతా విలువలను నిలబెట్టిన అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ స్ఫూర్తిదాయక సేవ అందించింది.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు తోట లహరి మాట్లాడుతూ “ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం మన కర్తవ్యం. వేములవాడ పట్టణంలో ఎవరైనా దురదృష్టవశాత్తూ మరణిస్తే,వారి కుటుంబ సభ్యులు లేదా స్థానికులు ట్రస్ట్ నంబర్



8919376459 కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయవచ్చు. భోజనం సకాలంలో, ఉచితంగా అందించబడుతుంది,” అని తెలిపారు.ఈ సేవకు సంబంధించి కొడుముంజ గ్రామానికి చెందిన చందు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, తక్షణమే స్పందించి భోజనం ఏర్పాటు చేసినట్లు లహరి తెలిపారు.ఈ నేపథ్యంలో స్థానికులు ఈ సేవను అభినందిస్తూ, “అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ వేములవాడలో మానవతా సేవలకు నిదర్శనం” అని ప్రశంసించారు.

# సమాజ సేవలకు గుర్తింపు - ట్రస్ట్ సభ్యులకు ఆలయ నిర్వాహకుల ఘన సన్మానం

**కరోనా కాలంలో ట్రస్ట్ సభ్యులు చూపిన సేవలు నిబద్ధత మరువలేనివి**

**సాయిబాబా ఆలయ నిర్వాహకులు : వారాల దేవయ్య**




**వేములవాడ, నవంబర్ 05 (ప్రజా జ్యోతి):** కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడ పట్టణంలోని సాయినగర్ బాబా ఆలయంలో ఆధ్యాత్మిక వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ జగదీశ్వరానంద గిరి స్వామివారి ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు స్వామివారి దివ్యదర్శనం కోసం భారీగా తరలివచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారాల దేవయ్య “మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు” ఆధ్వర్యంలో గత కరోనా కాలం నుండి అన్నదానం,పలు సేవా కార్యక్రమాలతో సమాజానికి అండగా నిలుస్తున్న ట్రస్టు సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ “సమాజ సేవే నిజమైన భగవత్ సేవ” అని,కరోనా సమయంలో చూపిన సేవా నిబద్ధత మరవలేనిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మై వేములవాడచారిటబుల్ట్రస్టు సభ్యులు,ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న. మాజీ సర్పంచ్. జావిద్ నుపరామర్శించిన

**.మాజీ .ఎం.పీపీ .గోపగోని .సారయ్య గౌడ్.**



**కాల్వ. శ్రీరాంపూర్. (నవంబర్) ఐదు.**
కాల్వ శ్రీరాంపూర్. మండలంలోని. మడిపల్లి. గ్రామ. మాజీ సర్పంచ్. ఎండి. జావీద్. అనారోగ్యంతో. కరీంనగర్ పట్టణంలోని. సన్ రైస్. ప్రైవేటు .ఆసుపత్రిలో. చికిత్స .పొందుతున్నాడు. బాధితున్ని. మాజీ ఎం.పీ.పీ. గోపగోని. సారయ్య గౌడ్. పరామర్శించి. ఆరోగ్య. పరిస్థితులను .అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని. డాక్టర్ను కోరారు. ఈయన వెంట. కాంగ్రెస్ పార్టీ నాయకుడు. ఎండి. కలిముద్దీన్ .తదితరులు ఉన్నారు.

# శివ సాయి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



**కోనరావుపేట: నవంబర్.05(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గ్రామంలో గల శ్రీ శివ సాయి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష దీపోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వడ్డేపల్లి మల్లేశం,మాజీ చైర్మన్ దర్శనల శంకరయ్య,ఫారెస్ట్ చైర్మెన్ వడ్డేపల్లి మల్లిఖార్జున్,చేపూరిప్రసాద్,బుర్రశ్రీనివాస్,జెట్టిదుర్గయ్య,మహిళలు,చిన్నార లు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ప్రభుత్వపరమైన అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు..**

**ఎస్సై ఎన్, రవికుమార్.**

**ముత్తారం నవంబర్, 05(ప్రజా జ్యోతి):** మండలంలోని ఓడెడ్ గ్రామంలో బుధవారం ఉదయం ముత్తారం పోలీసు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పొలం రమేష్,ఈసంపల్లి సంతోష్ ఓడెడ్ మానేరు వాగులో ఎలాంటి పత్రాలు లేకుండా ట్రాక్టర్ లో ఇసుక అక్రమ రవాణా చేస్తు ఉండగా పట్టుకోవడం జరిగిందని ఎస్ ఐ ఎన్. రవికుమార్ తెలిపారు.రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా ఎలాంటి పత్రాలు లేవని తెలియగానే కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



ప్రభుత్వపరంగా ఎలాంటి పరిమిషన్లు లేకుండా అక్రమంగా ఇసుక,మట్టి రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## కార్తీకపౌర్ణమి సందర్భంగా ఘనంగా తులసీమాత కళ్యాణం



**వేములవాడ, నవంబర్ 05, (ప్రజా జ్యోతి):**
వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో బుధవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా శ్రీ తులసీమాత కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిపూర్వకంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాద వితరణ జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగారపు శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అగ్రహారం దేవాలయంలో భక్తి సందడి మధ్య కార్తీకపౌర్ణమి వేడుకలు వైభవంగా కొనసాగాయి.

## ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు

**జగిత్యాల టౌన్, నవంబర్05, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణములో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గురునానక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎ సి ఎస్ రాజు గురునానక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఆ తర్వాత నాయకులు మాట్లాడుతు సిక్కు మత స్థాపకులు గురునానక్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, సిక్కు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు, అలాగే ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరి తో వినయం, సేవాభావంతో జీవితాన్ని గడపాలని చెప్పిన గురునానక్ సందేశం సదా అనుసరణీయమని అన్నారు. గురునానక్ ప్రవచించిన ప్రేమ, కరుణ, మానవతా సందేశాలు అందరినీ సరైన మార్గంలో నడిపిస్తాయని ఆయన ఆకాంక్షించారు. శ్రమ గౌరవాన్ని, సంపాదించిన దానిని ఇతరులతో పంచుకోవాలని గురునానక్ బోధించారని ప్రజలు సోదరభావం, సామరస్యం, ఆత్మగౌరవంతో జీవించాలనే చింతనను ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. గురునానక్ జీవితం, ఆయన బోధనలు మానవాళికి నిరంతరం ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎ సి ఎస్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, సమరసత వేదిక అధ్యక్షుడు గంగాధర్ నారేందులా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్ వేముల దేవ రాజం గాదాసు భూమన్న కొత్తకొండ బాలన్న మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ తునికి అంజన్న చిలుక రాజన్న బా శెట్టి ప్రభాకర్ ఎడమల వెంకటరెడ్డి సిరిపురం గంగారం గణపతి నరేందర్ రాజు ఆర్ఎస్ఎస్ వీరన్న చిలుక సత్యం తదితరులు పాల్గొన్నారు.




## అన్నపూర్ణ సేవలో అగ్రగామిగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సేవా దాతృత్వం

**కార్తీక పౌర్ణమి సందర్భంగా 250 మందికి అన్నదానం,స్వీట్లు,పండ్లు, మినరల్ వాటర్ బాటిళ్లు అందజేత**

**"అన్నపూర్ణే సదాపూర్ణే...శంకర ప్రాణ వల్లభే..." నినాదంతో నిర్విరామంగా కొనసాగుతున్న ట్రస్ట్ సేవలు**

**ట్రస్ట్ నిర్వాహకులు : మధు మహేష్**



**వేములవాడ,నవంబర్ 05 (ప్రజా జ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా రాజన్న ఆలయం వద్ద పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం భక్తిపరమైన వాతావరణంలో నిర్వహించబడింది. దాతల సహకారంతో 250 మందికి పైగా అన్నదానం, అరటిపండ్లు, స్వీట్ల పంపిణీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ "దాతల సహకారంతో నిరంతరంగా 1657 రోజులుగా పేదలకు భోజనం అందిస్తూ సేవ కొనసాగిస్తున్నాం. రాజన్న సన్నిధిలో జరుగుతున్న ఈ సేవ భక్తుల ఆశీర్వాదంతో మరింత విస్తరిస్తోంది" అన్నారు. బుధవారం అన్నదాతలుగా డాక్టర్ వరప్రసాద్%-%స్వేత దంపతులు, ఖతార్‌లో ఉన్న దుర్గ చంద్రశేఖర్%-%రేణుక దంపతులు, ద్వారక శేఖర్-శ్రీదేవి దంపతులు, ఉగిలె అమ్మాయి కుటుంబ సభ్యులు, వజ్జల పద్మ-రాజేందర్ శర్మ దంపతులు, గుప్తదాతలు సేవలో పాల్గొన్నారు. కొందరు తమ పుట్టినరోజులు,కుటుంబ కార్యక్రమాల సందర్భంగా ఈ సేవకు దాతృత్వం చూపడం విశేషం. శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు-స్నేహలత, ప్రతాప-స్వప్న సంపత్, నగుబోతు రవీందర్-జ్యోతి, గణాచారి మఠం సాంబశివ-శైలజ, దేవరాజు బాలచందర్ రాజు-ఉమ, రామడుగు శ్రీలత కుటుంబ సభ్యులు, ప్రజ్ఞ-శరత్చంద్ర, శిరీష-సాయిచంద్ర, శర్వాణి-రవిచంద్ర దంపతులు, చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ దాతలుగా సహకారం అందిస్తున్నారన్నారు. "రాజన్న సన్నిధిలో ఒక్క పూట అన్నం పెట్టడం అనేది భక్తి, మానవత్వానికి ప్రతీక. పేదల కడుపు నింపడంలో ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సేవలో పాలుపంచుకోవచ్చు"అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, గొంగళ్ల రవికుమార్, వొడ్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, మహ్మద్ అబ్దుల్ రఫీక్, నక్క వేణు, సగ్గు రాహుల్, ఉగిలె అమ్మాయి, గౌరవేని దేవయ్య తదితరులు పాల్గొన్నారు. అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణ వల్లభే. రాజన్న సన్నిధిలో "మై వేములవాడ ట్రస్టు" చేస్తున్న ఈ "అన్నదాన యజ్ఞం" వేములవాడలో దాతృత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది.

## హైందవవీరుల ప్రాణత్యాగాలతోనే అయోధ్యలో భవ్యమందిరం

**-కొఠారి సోదరుల ఆశయాలతో పనిచేయాలి-విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్05:**
అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరగాలనే సంకల్పంతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ ప్రస్థానం సాగించిన రాజేంద్ర కొఠారి, శరత్ కొఠారి సోదరుల ఆశయాలతో బజరంగదళ్ కార్యకర్తలు ముందుకు సాగాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం పిలుపునిచ్చారు. వారి బలిదానాలను పురస్కరించుకొని బుధవారం హుతాత్మా దివాస్ చేపట్టారు. ఈ సందర్భంగా 15మంది బజరంగదళ్ కార్యకర్తలు బ్లడ్ గ్రూపింగ్ (రక్తనమూనాలు) చేయించారు. అనంతరం సత్యం మాట్లాడుతూ, అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని అడ్డుకోవడానికి అప్పటి సమాజవాది పార్టీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ కరసేవకులను చిత్రహింసలకు గురిచేశాడని, అనధికారిక కట్టడాలపై కాషాయజెండాను పాతిన కొఠారి సోదరులను అత్యంత దారుణంగా కాల్చి చంపించినాడని గుర్తు చేశారు. వారి ప్రాణత్యాగాల ఫలితంగా నేడు అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణ కలను సాకారం చేసుకున్నట్లు సత్యం తెలిపారు. అదేవిధంగా ఆపదలో రక్తం అవసరమున్నవారికి బజరంగదళ్ కార్యకర్తలు రక్తందాతలుగా సేవలందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగదళ్ జిల్లా సహసంయోజకులు భూతగడ్డ రాజ్ కుమార్, జుంజుపల్లి దిలీప్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సత్సంగ ప్రముఖ బొమ్మకంటి రవికుమార్, గిన్నె సతీష్, సాయికుమార్, మణి, చింటూ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భాజపా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 5 (ప్రజా జ్యోతి ) :**
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి గారు తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజి రెడ్డి గారు మరియు జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు గారు మరియు మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు గారు మరియు మండల ప్రధాన కార్యదర్శి ఇటుకల రాజు మరియు బిజెపి సీనియర్ నాయకులు ముత్యం వంతడుపుల సుధాకర్ మరియు చిందం నరేష్ మరియు శేఖర్ గంధం రాజు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా సత్యనారాయణస్వామి జాతర

కథలాపూర్, నవంబర్ 5(ప్రజాజ్యోతి): మండలంలోని కలిగోటలో శ్రీ సత్య నారాయణస్వామి జాతర బుధవారం వైభవంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సామూహిక సత్య నారాయణ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చల్మేడ లక్ష్మీనరసింహారావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు గ్రామస్తులు అన్నదానం చేశారు. మండల నాయకులు మామిడిపల్లి రవి, భూమారెడ్డి, గంగరెడ్డి, సీతారాం నాయక్, రమేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి, రాజ్ కుమార్, కిరణ్, జవ్వాజి శ్రీనివాస్, రామాంజనేయులు, గండి తిరుపతి, తిరు జానీ తదితరులు భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను గెంటేసిన కొడుకులుసీనియర్

## సిటిజెన్స్అసోసియేషన్ ఆశ్రయించిన వృద్ధ దంపతులు

జగిత్యాల ప్రతినిధి ,నవంబర్ 5,(ప్రజాజ్యోతి):జిల్లా కేంద్రానికి చెందిన కంచెటి నారాయణ, నర్సమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను కొడుకులు మంగళవారం ఇంట్లోంచి గెంటి వేశారు. దీంతో సదరు వృద్ధ దంపతులు సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. తన ఇంట్లో రాత్రి ఆశ్రయమిచ్చి బుధవారం ఉదయమే నారాయణ, నర్సమ్మ ల కొడుకులను, కోడళ్లను అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారు స్పందించి ఆ వృద్ధ తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పి, సమ్మతి పత్రం అసోసియేషన్ కు రాసిచ్చి వారిని ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వ నాతం, వెల్మల ప్రకాష్ రావు, పి.సీ. హన్మంత్ రెడ్డి, కరుణ, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయానికి ఆవు బహూకరణ

జగిత్యాలటౌన్,నవంబర్05,(ప్రజాజ్యోతి:కార్తీకపౌర్ణమి ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణములోని పురానిపేట లో గల శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి ఆలయం నకు ఒక గుప్తా దాత ఆవును సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహాస్వామి ఉపసకులు అరూట్ల పూర్ణ చంద్రచారులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అయ్యప్ప ఆలయంలో భజన కార్యక్రమం

కొడిమ్యాల,నవంబర్ 5,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం భజన కార్యక్రమం అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ప్రారంభించారు.భక్తి పాటలతో భజన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో అంకం జనార్ధన్,భూర్ల రమేష్,గుర్రం ప్రవీణ్,ఏనుగు ఆదిరెడ్డి,మారు లక్ష్మారెడ్డి,వేముల రాజు,శ్రీనివాస్,పూజారి సంతోష్ శర్మ,అయ్యప్ప స్వాములు,భక్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# 10లక్షల 25వేల రూపాయల ఎల్ఓసి ప్రొసీడింగ్స్ అందజేసిన

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, నవంబర్ 05,(ప్రజాజ్యోతి: జగిత్యాల మండల అంతర్గం గ్రామానికి చెందిన పల్లపు సాత్విక్ హార్మోన్ డెఫిషియన్సీ తో బాధపడుతూ ఉండగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం 2లక్షల 75 వేల ఎల్ఓసి ని అందజేశారు లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కొదురుపాక కళావతి మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల ఎల్ఓసీ నీ ,జగిత్యాల పట్టణ జెండా మైహేల కి చెందిన యండి మజీద్ కూతురు మజాబాతకిన్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేలు జగిత్యాల పట్టణ హనుమాన్ వాడ కి చెందిన నలువల రమేష్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల లను లబ్దిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు ఆక్సిజన్ కొరత లేకుండా ,ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగింది పెద్ద సిలిండర్, ఆక్సిజన్ పైపులు మాతా శిశు క్రిటికల్ కేర్ యూనిట్ కు అనుసంధానం చేశామని, నిరంతరం నియోజవర్గ అభివృద్ధి కి కృషి చేస్తామని, త్వరలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధి పనులకు దాదాపు టెండర్ ప్రక్రియ పూర్తిందని , రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర రాజనర్సింహా గార్లు వీలైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కూడా ఆహ్వానించి భూమి పూజ చేస్తానని తెలిపారు.చాలా ఖర్చు తో కూడిన పలు వ్యాధులతో పాటు,అరుదైన వ్యాధులతో బాధ పడుతున్న జగిత్యాల కు చెందిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఒక డాక్టర్ గా నన్ను గెలిపించిన జగిత్యాల నియోజకవర్గానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు అందజేశామని తెలిపారు.గత 2023 కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కూడా నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఆయన్ను కలవగా కోట్ల రూపాయల పాత బకాయిలు విడుదల చేశారన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ తోట మల్లికార్జున్ ఖాజిం అలీ,సయ్యద్ గౌస్,మల్లేష్, రవి సత్తిరెడ్డి రామకృష్ణ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మోచి సంఘ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన యాదగిరి బాబు

కోరుట్ల నవంబర్ 05 ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణంలోని మోచి సంఘ భవన నిర్మాణ పనులకు మూడు లక్షల రూపాయలు మంజూరు చేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు బిజెపి నాయకులు, మోచి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో మోచి సంఘ భవన నిర్మాణ అభివృద్ధి పనుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు హాజరై భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏ పార్లమెంటు సెగ్మెంట్ లో లేని అభివృద్ధి పనులను మన ఎంపీ అరవింద్ చేశారని, ఇంకా చేస్తూనే ఉంటారని అన్నారు. నిజామాబాద్ పార్లమెంటు అభివృద్ధి లక్ష్యంగా ఆయన ముందుచూపుతో వెళ్తున్నారని, గత కొన్ని నెలల క్రితమే కోరుట్ల పట్టణానికి నవోదయ స్కూల్ కూడా వచ్చిందని అన్నారు. నిధులు కేటాయించిన ఎంపీ ధర్మపురి అరవింద్ కు సంఘ సభ్యులు, బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎలేటి నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, గిన్నెల శ్రీకాంత్, మేకల గణేష్, రాగం శెట్టి సాయికృష్ణ, కొండ్లెపు రాజేంద్రప్రసాద్, పట్టణ మోచి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# పెద్దాపూర్ ఇస్కాన్ హరే కృష్ణ ఆలయంలో గోవర్ధన పూజ మహోత్సవ జాతర

కోరుట్ల నవంబర్ 05 ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లా పెద్దాపూర్ ఇస్కాన్ హరే కృష్ణ ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం శ్రీ గోవర్ధన్ పూజ మహోత్సవ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందల రకాల నైవేద్యలతో గిరిగోవర్ధన పర్వతం రూపంలో అలంకరించి, భగవంతుడికి సమర్పించి, మహా ప్రసాదలను విచ్చేసిన ప్రతి ఒక్క భక్తులకు వితరణ చేశారు అభిషేకం, గోపూజ, గిరి గోవర్ధన శీల అభిషేకం, ఆరతి, ప్రత్యేక దివ్య దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు. రాధా కృష్ణలు ప్రత్యేక అలంకరణలో భక్తులకు కనివిందుగా దర్శనం జరిగింది.ఇస్కాన్ నిర్వాహకులు శ్రీమాన్ నరహరి ప్రభుజీ కార్తీక దామోదర మాసంలో జరిగిన గిరి గోవర్ధన లీలా దామోదర లీలా గురించి ప్రవచనం ఇచ్చారు. హరినామా కీర్తనలతో అందరూ భక్తులు పరవశించి పోయారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యారు.



# అంజన్న ఆలయంలో ఆర్జిత సేవల ధరలు పెంపు

**- ప్రత్యేక పూజలు మరింత ప్రియం - ఆలయ అభివృద్ధి కోసమే,కమిషనర్ ఉత్తర్వుల మేరకు**

**- ఆలయ ఈవో శ్రీకాంత్ రావు**




**మల్యాల, నవంబర్ 5, ప్రజా జ్యోతి:**
కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఆర్జిత సేవల ధరల పెంపును నవంబర్ 15 నుండి అమలు చేయనున్నట్లు బుధవారం మీడియా సమావేశంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. ఆంజనేయస్వామి ఆలయంలో నూతనంగా ప్రవేశపెట్టిన మరికొన్ని ఆర్జిత సేవాల వివరాలను తెలిపారు. సుప్రభాత సేవా (ఇద్దరికీ మాత్రమే), వడమాల భోగము, మాన్య సూక్త హెూమము, శని గ్రహ పీడ నివారణ పూజ ఆలయంలో అందుబాటులోకి రానున్నాయి. గతంలో ఉన్న ఆర్జిత సేవలు చందనం పూజ, అంతరాలయ దర్శనము, గండ దీపము, శాశ్వత అభిషేకము (10 సంవత్సరాలకు), 11 రోజుల హారతి ధరలను పెంచనున్నట్లు ఆయన తెలిపారు.

**- ప్రత్యేక పూజలు మరింత ప్రియం** :కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారమయ్యే కొండగట్టు ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు మరింత ప్రియం కానున్నాయి. ఆర్జిత సేవల ధరలను పెంచుతున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలపడంతో అంజన్న భక్తులు ఆవేదన చెందుతున్నారు. కొండగట్టు ఆంజనేయస్వామిని పేద మధ్యతరగతి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటారు. వారి శని బాధలు నుండి విముక్తి పొంది లక్ష్మీ కటాక్షం కలగాలని కొండగట్టులో అనేక పూజలు నిర్వహిస్తుంటారు. ఆర్జిత సేవల ధరల పెంపుతో పేద మధ్యతరగతి భక్తులకు ప్రత్యేక పూజలు మరింత ప్రియంగా మారనున్నాయి.

**-ఆలయ అభివృద్ధి కోసమే కమిషనర్ ఉత్తర్వుల మేరకు**:భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి ఆలయ అభివృద్ధి కోసమే కొత్త ఆర్జిత సేవలను ప్రవేశపెడుతూ గతంలో నిర్వహిస్తున్నటువంటి ఆర్జిత సేవల ధరలను పెంపును ప్రకటించినట్లు ఆలయ ఈవో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఉత్తర్వుల మేరకే ఇట్టి నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. ఏది ఎలా ఉన్నా అంజన్న భక్తులపై ఆర్జిత సేవల ధరల పెంపుతో ఆర్థిక భారం పడనుంది.

# రైస్ మిల్లులలో పారదర్శరకమైన తనిఖీలను నిర్వహించాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖను కాపాడాలి**



**కోరుట్ల నవంబర్ 05 ప్రజాజ్యోతిః**
రైస్ మిల్లులలో పారదర్శరకమైన తనిఖీలను నిర్వహించి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖను కాపాడాలని రైతు నాయకులు ఆకుల రంజిత్ డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలోని అష్టలక్ష్మీ ఆలయంలో మంగళవారం రైతు నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో పౌర సరఫరాల శాఖ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 40 వేల కోట్ల అప్పులు ఉన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పలుమార్లు పత్రిక ముఖంగా ప్రకటించారని తెలిపారు. రైస్ మిల్లులో దాన్యం నిల్వలలో అవకతవకల గురించి సమగ్ర విచారణ, పారదర్శకమైన వడ్ల నిల్వల తనిఖీలు నిర్వహించాలని కోరారు. రైస్ మిల్లుల మాఫియా వ్యాపారంపై అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 2022-23 ఎండాకాలం (రబీ) సీజన్ కు సంబంధించిన బకాయిలు రాబట్టడంలో రాష్ట్ర పౌరసరఫరాల యంత్రాంగం చాలా ఘోరంగా విఫలమైనదని అన్నారు. దీనితో ఈ సీజన్ కు గాను రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4500 కోట్ల నుండి 5000 కోట్ల బకాయిలు పేరుకపోయాయని,ఇట్టి బకాయిలను వసూల్ చేయడంలో విఫలానికి కారణం అధికారులు, నాయకులకు ముట్టడమేనని ఆరోపించారు. 2022-23 ఎండకాలం, 2024-25 వానకాలం, 2024-25 ఎండ కాలం మూడు సీజన్ల యొక్క బియ్యం బకాయిలు ముట్టని రైస్ మిల్లులకు 2025-26 వాన కాలం వడ్లను అలాట్మెంట్ చేయడంలో గల ఆంతర్యం ఏమిటి..? అని ప్రశ్నించారు. బ్యాంక్ గ్యారెంటీలు రైస్ మిల్లుల టన్నేజి ప్రకారం ఇవ్వకుండా వడ్ల అలాట్మెంట్ చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలను పారదర్శకంగా తనిఖీలు నిర్వహించి, రెండు పంటలలో రైతులకు బకాయిలు ఉన్న 500 రూపాయల బోనస్ వరి దాన్యం డబ్బులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఆకుల రంజిత్, కలాల సాయిచంద్, పుల్లగుర్ల కొండల్ రెడ్డి, భీమనాతి శ్రీధర్, సదుల సుదర్శన్, కటుకం రాజేశం, బోయ నర్సారెడ్డి, బోదాసు మహేష్, శేఖర్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య దేవాలయం లో వేయనొక్క దీపాల అలంకరణతో కార్తీక పౌర్ణమి వేడుకలు



**జగిత్యాల టౌన్,నవంబర్ 05,ప్రజాజ్యోతిః**
జగిత్యాల పట్టణ చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025 నవంబర్05 బుధవారం రోజు కార్తీక మాసం, శుక్ల పక్షం కార్తీక పూర్ణిమ సందర్భంగా వేయినొక్కటి దీపాలతో దేవాలయాన్ని ఆలంకరణ చేసి కార్తీక శోభను కనబరిచారు.
ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్టు రాజన్న,వోడ్నాల శ్రీనివాస్- లత, భారతాల రాజసాగర్, వడ్లగట్టు గోపి -స్వాతి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మల్యాల ,నవంబర్ 5 ,ప్రజా జ్యోతి:**
మండలంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ని బుధవారం కాంగ్రెస్ మండల నాయకులు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మల్యాల మండల కేంద్రం రైతు వేదికల్లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 146 మందికి లబ్ధిదారులకు రూ.3758000 విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను మండలనాయకులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమములో మల్యాల వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,పాక్స్ ఛైర్మెన్ రామలింగ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్మా లక్ష్మరెడ్డి, దారం ఆదిరెడ్డి మ్యాక లక్ష్మన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి ,మాజీ సర్పంచ్ లు జంగిలి హన్మంతు గంగాధర్,బండి రవి గౌడ్ , రాజిరెడ్డి నాయకులు నక్క అనిల్, ముత్యాల నరసింహ రెడ్డి గుర్రం వెంకన్న గౌడ్ , చంద్రయ్య గంగారెడ్డి, నులుగొండ సురేష్, కనకట్ల జలంధర్, ముదాం శ్రీను,రమేష్ మరాఠీ లక్ష్మి నారాయణ, దిండు ప్రవీణ్,శంకర్ గౌడ్, నరేష్ మహిపాల్ రావు,నరసింహ రెడ్డి పొన్నం మల్లేశం, గుగ్గిళ్ళ తిరుపతి,నల్ల తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ కిషన్ రెడ్డి సతీష్ రెడ్డి వొలిమొహమాద్,కోరే రెడ్డి , గుర్రం శ్రీకాంత్, భక్కిసెట్టి శ్రీనివాస్ , శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కడవెండిలో నల్ల నరసింహులు వర్ధంతి కార్యక్రమం

**దేవరుప్పుల బుధవారం, 04 (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో నల్ల నర్సింహ్మలు 32 వర్ధంతి సభను మన ఆలోచన సాధన సమితి(మాస్) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ రావు హాజరై మాట్లాడుతూ.. నల్ల నర్సింహులు ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారు చేసిన పోరాటాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో నల్లా నర్సింహ్మలు వారసురాలు అరుణ, ప్రొఫెసర్లు పన్నీరు రమేష్, వడ్డానం శ్రీనివాస్, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, కన్న పరుశరాములు, దొర్నం వెంతటేశ్వర్లు, దొడ్డి బిక్షపతి, బెల్లి సోమయ్య, కొత్తగట్టు మల్లన్న, కళాకారుడు ప్రభాకర్, పసురం వెంకటనారాయణ, బిట్ల రామచొక్కం, పెద్ది సోమయ్య, రవీందర్, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి పందుల దాడిలో రైతు మృతి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
అడవి పందులు దాడి చేయగా రైతు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లాలో చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ములుగు జిల్లా ములుగు మండలం దేవగిరి పట్నం గ్రామానికి చెందిన కుందూరు వెంకటేశ్వర రెడ్డి (65) అనే రైతు ఉదయం తన పంట పొలం వద్దకు వెళ్లి వరి పొలాన్ని పరిశీలిస్తుండగా ఒక్కసారిగా అడవి పందులు దాడి చేశాయి.ఈ దాడిలో రైతు వెంకటేశ్వర రెడ్డి తీవ్ర గాయాల పాలై పరిగెడుతూ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ములుగు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ములుగు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.